విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 28 సెప్టెంబరు 2025 | 8 పేజీలు

పర్యాటక రంగంలో తిరుపతి అగ్రస్థానం

- అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: పర్యాటక అభివృద్ధి పరంగా రాష్ట్రంలో ముందంజలో నిలిచిన జిల్లాగా తిరుపతి గుర్తించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక అవార్డులలో ఒకటైన ' బెస్ట్ డిస్ట్రిక్ట్ ప్రమోటింగ్ టూరిజం (కలెక్టర్) అవార్డు' ఈ కృషికి ప్రతిఫలంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కి దక్కింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన

2లో

కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో..

శ్రీ మలయప్ప కటాక్షం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులకు కటాక్షించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి

2లో

నేడు తిరుమలలో గరుడ సేవ

- శ్రీవారి గరుడ సేవకు వచ్చే ప్రతి భక్తుడికి టిటిడి సేవలు అందాలి
- సమిష్టిగా భక్తులకు సేవలు అందించండి : టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం
- అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులు కమాండ్ కంట్రోల్‌ను సంప్రదించాలి : సివిఎస్వో
- ఉద్యోగులు, పోలీసులు, శ్రీవారి సేవకులు సమన్వయంతో సేవలు : ఎస్పీ

2లో

వెదురుకుప్పం వెలుగులో..

అక్రమాలు..!?

- ఎస్టీ ఎస్సీ మహిళల నిధులు స్వాహా
- మండల సమాఖ్య నిధులు నొక్కేశారు
- విచారణకు రాజకీయ గ్రహణం
- సమగ్ర విచారణకు బ్రేక్
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న బాధిత మహిళలు

విశాలాంధ్ర - వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిపుష్టికి,అన్నిరంగాల్లో అభివృద్ధి సాధన కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి తక్కువ వడ్డీలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తోంది.తద్వారా చిన్నచిన్న వివిధ రకాలుగా డబ్బులు పొదుపు చేసుకుని మహిళలు స్వంతంగా ఎదగాలని ప్రభుత్వం సంకల్పించింది.అయితే వెలుగు

2లో

జీఎస్టీపై..

అవగాహన పెంచుకోవాలి

వినియోగదారులను చైతన్యం చేయండి

- కలెక్టరు డాక్టర్ వేంకటేశ్వర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జీఎస్టీపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని... ఈ విషయంలో వినియోగదారులను చైతన్యం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టరు డాక్టర్ వేంకటేశ్వర్ చెప్పారు. జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు శనివారం శ్రీకాళహస్తిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆయన పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భం గా కలెక్టరు మాట్లాడుతూ...

2లో

తిరుపతి అగ్రస్థానం

(మొదటి పేజీ తరువాయి) అవార్డు కార్యక్రమంలో ఈ ఘన అవార్డు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ల చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అవార్డు అందుకున్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, హోటల్స్, రిసార్ట్స్, ట్రావెల్ ఏజెన్సీలు, టూర్ ఆపరేటర్ల సమన్వయం ద్వారా విశేష కృషికి ఈ అవార్డు దక్కింది. 32 ప్రదేశాల అభివృద్ధిలో తిరుపతి ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా గుర్తింపు పొందడంలో, యాత్రికుల రాత్రి బసను మూడు రోజుల వరకు విస్తరించడంలో, 9 కొత్త టూరిజం హోటల్స్ నిర్మాణానికి మౌలిక సదుపాయాలు ఏర్పాటులో డా. వెంకటేశ్వర్ ముందంజ వహించారు. వారసత్వ, ఆధ్యాత్మిక, కళలు, కోస్టల్, అగ్రి, స్పేస్ టూరిజం విభాగాల్లో కూడా ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రధాన పర్యాటక ఆకర్షణలుగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, పాపవినాశనం, తలకోన జలపాతం, కపిల తీర్థం, అలిపిరి మెట్లు, చంద్రగిరి కోట, కైలాసకోన జలపాతం, జూపార్క్, సైన్స్ సెంటర్, ఎస్వీ మ్యూజియం. 2024-25లో అంతర్జాతీయ, దేశీయ పర్యాటకుల రాకను పెంచే ప్రధాన ఈవెంట్లు ఘనంగా నిర్వహించబడ్డాయి.

తిరుపతి జిల్లాకు లభించిన 8 అవార్డులు:

ఉత్తమ రిసార్ట్ - మాంగో రిసార్ట్, శ్రీసిటీ.ఉత్తమ స్టార్ హోటల్ - మారససరోవర్, తిరుపతి.ఉత్తమ చెఫ్ - భారత్ రాజా, తాజ్ హోటల్, తిరుపతి. ఉత్తమ టూరిస్ట్ డెస్టినేషన్ (అర్బన్/రూరల్) తిరుపతి కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య. బెస్ట్ డిస్ట్రిక్ట్ ప్రమోటింగ్ టూరిజం (కలెక్టర్) - జిల్లా కలెక్టర్.ఉత్తమ టూరిజం ఫ్రెండ్లీ ఎయిర్పోర్ట్ - తిరుపతి ఎయిర్పోర్ట్. ఉత్తమ టూరిజం ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్, తిరుపతి.ఆర్ట్ &కల్చర్ జి.దశరథ్ ఆచారి, శ్రీకాళహస్తి గత సంవత్సరం కూడా డా. వెంకటేశ్వర్ అదే అవార్డు అందుకున్నారు. వరుస 2వ సంవత్సరం అవార్డు రావడం తిరుపతి జిల్లాకు గర్వకారణం. అవార్డు కార్యక్రమం అనంత రం డా. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం, టూరిజం అథారిటీ, స్థానిక సంస్థలతో సమన్వయం చేస్తూ పర్యాటకులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

శ్రీ మలయప్ప కటాక్షం

(మొదటి పేజీ తరువాయి) వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. కల్ప వృక్ష వాహనం ఐహిక ఫల ప్రాప్తి క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం శ్రీవారు దర్శనమిచ్చారు. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, తిరుమల చిన్నజీయర్స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్కుమార్ సింఘాల్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పలువురుబోర్డుసభ్యులు, ివిఎస్వోమురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అవగాహన పెంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీ ఎస్ టీ 2.0 అమలు పై అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశామన్నారు. ప్రజలందరూ ఈ ధరల తగ్గుదలను గమనించాలని తెలిపారు. జీఎస్టీ మార్పులు ప్రజలకు అందుతున్నాయా... లేదా అనే విషయంపై నెలరోజుల పాటు పట్టణంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అనే వినూత్నమైనటువంటి కార్యక్రమం చేస్తున్నామన్నారు. నాలుగు వారాల్లో వారాంతక టీమ్ కింద మనం ఈ కార్యక్రమం చేసుకో వడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలపై ముఖ్యంగా టీవీలు, ఏసీలు, ఎయిర్ కండిష్నర్స్, వాషింగ్మెషిన్ లు వాటిమీద ఇప్పటివరకు 28 శాతం నుండి 18 శాతానికి తగ్గిందన్నారు. స్టేషనరి 12 శాతం నుండి జీరో శాతం జీఎస్టీకి తగ్గిందన్నారు. జీఎస్టీ తగ్గించారనే సమాచారాన్ని మారుమూల ఉన్న వినియోగదారుడికి కొన్ని చోట్ల చేరవేయలేదన్నారు. జీఎస్టీ అమలులో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వారి బిల్లింగ్ సిస్టం లో మార్పులు చేయకపోవడం, పాత స్టాక్ మీద ఓల్డ్ ఎమ్మార్పి ఉండడం ఇలా అనేక రకమైనటువంటి సమస్యలు గుర్తించడం జరిగిందన్నారు. ఇవన్ని వెంటనే పరిష్కరిచేలా కమర్షియల్ టాక్సస్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, జీఎస్టీ 2.0 జిల్లా నోడల్ అధికారి, అడిషనల్ కమిషనర్ నాగేంద్ర, శ్రీకాళహస్తి పురపాలక కమిషనర్ భవాని ప్రసాద్, డి ఎల్ డి ఓ, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుమలలో గరుడ సేవ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్:శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ప్రముఖమైన గరుడసేవకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు టిటిడి సేవలు అందించాలని టిటిడీ జేఈవో వి. వీరబ్రహ్మం కోరారు. ప్రత్యేక విధులలో భాగంగా గరుడ సేవకు వచ్చిన ఉద్యోగులు సమిష్టిగా భక్తులకు సేవలు అందించాలన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో శనివారం సాయంత్రం ఉద్యోగులు, శ్రీవారి సేవకులతో సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, తిరుమల నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో భక్తుల సౌకర్యార్థం ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, శ్రీవారి సేవకులు సమన్వయం చేసుకుని తిరుమలలోని గ్యాలరీలలోను, ఔట్ సైడ్ క్యూలైన్లు, వీక్యూసీ -2 క్యూలైన్లు, బయట ప్రాంతాలలో ప్రతి భక్తుడికి అన్నప్రసాదాలు, త్రాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు తదితరాలు అందేలా ముందస్తుగా నిల్వ ఉంచుకుని ప్రణాళిక బద్ధంగా పంపిణీ చేయాలని సూచించారు. పరిష్కరించలేని సమస్య ఏదైనా తలెత్తితే తక్షణం ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక విధు లలో భాగంగా తిరుమలలో సేవలు అందించేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాదాలు, త్రాగునీటి కొరత, భక్తులకు అనుకోకుండా ఆరోగ్య సమస్యలు, విద్యుత్ సమస్యలు తలెత్తితే తక్షణం నివారించేందుకు సంబంధిత సదరు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆదివారం ఉదయం నుండి గ్యాలరీలలోని భక్తులకు త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేంచుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ మాట్లాడు తూ, వాహన సేవలు పూర్తయిన వెంటనే ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులను బయటకు పంపేందుకు ప్రణాళిక బద్ధంగా ప్రతి వీధికి ఒక అధికారిని ఇన్ఛార్జ్గా నియమించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో భక్తులను తరలించేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులు కమాండ్ కంట్రోల్ను సంప్రదించి సమస్యను తెలియజేయాలని కోరారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, గ్యాలరీలలోనూ, నాలుగు మాడ వీధులలో హారతి పాయింట్ల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్యాలరీలలోని ప్రతి భక్తుడికి అన్నప్రసాదాలు అందేలా ఉద్యోగులు, పోలీసులు, శ్రీవారి సేవకులు సమన్వయంతో సేవలు అందించాల న్నారు.ఈ కార్యక్రమంలో సీఈ టి.వి.సత్యనారాయణ, ఎఫ్ఏ అండ్ సిఏఓ బాలాజీ, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి జీ.ఎ.ల్ఎన్.శాస్త్రి తదితర అధికారులు, సెక్టోరల్ అధికారులు, సీనియర్ అధికారులు, ఇన్ఛార్జ్ అధికారులు, డిప్యుటేషన్ ఉద్యోగులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

వెలుగులో అక్రమాలు

(మొదటి పేజీ తరువాయి) అధికారుల నిర్లక్ష్యం తో సంఘ సభ్యులకు అందాల్సిన డబ్బులు కొందరు సంఘమిత్రలు స్వాహా చేశారని ఇప్పటికే నలుగురి పై సస్పెన్షన్ విధించిన విషయం విదితమే.అసలేం జరుగుతోందంటే....వెదురుకుప్పం మండలంలో మొత్తం 1138 డ్వాక్రా సంఘాలు వున్నాయి. ఇందులో సుమారు 80 సంఘాల వరకు సక్రమమైన పద్ధతుల్లో బ్యాంక్ లావాదేవీలు జరగకుండా డిఫాల్ట్గా ఉన్నాయి. కాగా 43 వీఓల పరిధిలో 43మంది సంఘమిత్రలు పనిచేస్తు న్నారు. ఇటీవల సంఘాలలో అక్రమాలు పై విచారణ నేపథ్యంలో నలుగురు సంఘమిత్రలను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. నిధుల స్వాహా ఇలా డ్వాక్రా సంఘాల పర్యవేక్షణ,అనుసంధానం గా ఎప్పటికప్పుడు అందుబాటులో కీలకమైన బాధ్యత లు ఉండాల్సిన సంఘమిత్రలు కాస్తా డ్వాక్రా మహిళల డబ్బులు స్వాహా చేశారు. మండల సమాఖ్య డబ్బులు 80,64,951 రూపాయిలు లెక్కలు తేలాల్సివుంది,పిఓపి ఉన్నతి ఎస్టీ ఎస్సీలకు వడ్డీలేని రుణాల డబ్బులు సుమారు 52 లక్షలు రూపాయిలు సిసలైన లబ్ధిదారులకు అందకుండా సంఘమిత్రలు మోసం చేసి నొక్కేసారని ప్రాథమిక విచారణ లో తేలిందని క్షేత్ర స్థాయి అధికారులు తెలిపారు.సంఘ సభ్యులకు తెలీకుం డా వారి పేర్లతో డబ్బులు ఖాజేసారని బాధిత మహిళలు వాపోతున్న పరిస్థితి. మోసాలు ఇలా... డ్వాక్రా సంఘం లోని సభ్యులకు పూర్తిస్థా యిలో అవగాహన లేకపోవడమే కారణం అని చెబుతున్నారు.వివిధ కారణాలతో సభ్యుల వద్ద సంతకాలు చేయించడం డబ్బులు డ్రా చేసి అక్రమాలకు పాల్పడడం నిత్యకృత్యం గా మారిందని ప్రచారం సాగుతోంది.ఇదంతా సుమారు 10 సంవత్సరాలుగా సాగుతోంది.కాగా వీఓల పరిధిలో పర్యవేక్షణ చెయ్యాల్సిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు చూసీ చూడనట్లు వ్యవహరించడం వెల్లే ఇంత అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి.అప్పటి మండల స్థాయి అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఒకరి కనుసన్నల్లోనే సంఘమిత్రలు కొందరు అక్రమాలకు తెరలేపారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమగ్ర విచారణ అనంతరం సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలు డిమాండ్ చేస్తున్నారు.సమగ్ర విచారణకు రాజకీయ అడ్డంకులు వెదురుకుప్పం వెలుగు కార్యాలయం పరిధిలో ఇటీవల డ్వాక్రా మహిళలకు చెందాల్సిన సొమ్ములు పక్కదారి పట్టించిన నేపథ్యంలో మండల స్థాయిలో విచారణ మొదలైంది.ఇందులో ఎపియం పరసురామి రెడ్డి నేతృత్వంలో నలుగురు సంఘమిత్రలు సస్పెండ్ కూడా చేసారు.అయితే విచారణ ఆపాలని రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో బ్రేక్ పడిందని తెలిసింది.అయితే వీఓ ల పరిధిలో డ్వాక్రా సంఘాల్లో మహిళలు స్వయం గా తనిఖీ లు చేసుకుని అప్పులు తీసుకోని తమపై అప్పులు ఉన్నాయని గుర్తించి అధికారులను నిలదీస్తున్నారు.ఈక్రమంలో గత సోమవారం కలెక్టర్ కార్యాలయానికి భారీ సంఖ్య లో బయలుదేరిన బాధిత మహిళల్ని అడ్డుకుని బ్రతిమలాడారని అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఆలాగే కొందరు సంఘ మిత్రాలు తాము అక్రమాలకు పాల్పడింది వాస్తవమే అని తామే ఒప్పుకోలు పత్రం రాసి ఇచ్చారని వెలుగు అధికారులు చెబుతుండడం విశేషం. జిల్లా ప్రత్యేక అధికారిని విచారణ కు అదేశిస్తాం.శ్రీదేవి.ప్రాజెక్టు డైరెక్టర్.డిఆర్డీఏ. వెదురుకుప్పం వెలుగులో అక్రమాలపై సమగ్రమైన విచారణ చెయ్యాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్ కు ఆదేశాలు ఇచ్చాం.ఆయన తో పాటు కొందరి కమిటీ ద్వారా సమగ్రమైన విచారణ చేపట్టి తుది నివేదిక జిల్లా పాలనాధికారికి అందజేస్తామని వివరించారు.

కల్పవృక్షం, సర్వభూపాలునిపై కల్యాణ వెంకన్న విహారం..!

వేద పఠనంతో ఆకట్టుకున్న వేద పాఠశాల పిల్లలు

వాహన సేవల్లో అలరించిన భజన బృందాలు, కోలాటాలు

నేడు తుమ్మలగుంటలో వేడుకగా గరుడోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన శనివారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడు కల్పవృక్ష వాహనంపై భక్తులకు కనువిందు కలిగించారు. అలాగే రాత్రి సర్వభూపాల వాహనంపై స్వామి వారు ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. వాహనాల ముందు భక్తజన బృందాలు, చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి వాహనసేవ కోలాహలంగా సాగింది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షంపై కొలువుదీరిన స్వామిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కల్పవృక్ష వాహనంకు అడుగడుగునా హారతులు సమర్పించి స్వామిని వేడుకున్నారు. కల్పవృక్ష వాహన వైశిష్ట్యంసాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడు కల్పవృక్ష వాహనంపై కొలువుదీరి కల్పవృక్షం ఇవ్వలేని ధర్మ మోక్షాల్ని తాను అనుగ్రహిస్తానని నిరూపించారు. కల్పవృక్షం లోకాతీతమైన ఏ ఫలాన్నయినా ఇస్తుంది. ఆ ఫలాలు కోరుకునేవారి తెలివిని బట్టి లభిస్తాయి. అంతటి విశిష్ఠతను కలిగిన ఐదు కల్పవృక్షాలు ఇచ్చే ఫలాలను ఆ వాహనంపై ఆశీనులైన శ్రీవారు భక్తులకు ప్రసాదిస్తారని ప్రతీతి. శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు కోరిన ఫలాలను, ముక్తిని ప్రసాదిస్తారు. కనుకనే కల్పవృక్ష వాహనోత్సవ సేవ ఇహపరఫల ఆనందదాయకంగా భక్తులు విశ్వసిస్తారు.వేడుకగా స్నపన తిరుమంజనం కల్పవృక్ష వాహనసేవ ముగిసిన తరువాత ఉదయం 11.30 గంటల నుండి స్వామి, అమ్మ వార్లకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్లతో పాటు చందనం కలిపి ఉత్సవ మూర్తులకు అభిషేకం చేశారు. అలాగే సాయంత్రం 4:30 నుండి 6:30 గంటల వరకు ఊంజలసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. నేడు తుమ్మలగుంటలో గరుడోత్సవంబ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రాశస్త్యమైన గరుడోత్సవం ఆదివారం రాత్రి వేడుకగా జరగనుంది. ఆలయ కమిటీ సభ్యులు అందరితో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గరుడోత్సవ నిర్వహణ, ఏర్పాట్లుపై శనివారం సమీక్షించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ పర్యవేక్షణలో తిరుపతి రూరల్ పోలీసులు బందోబస్తును నిర్వహించనున్నారు. ఆలయం వద్ద జరిగే గరుడోత్సవానికి భక్తుల తాకిడిని అంచనా వేసుకుని అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలోనికి వాహనాలను నిలుపుదల చేయడానికి పలు ప్రాంతాల్లో బ్యారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. గరుడోత్సవం విజయవంతం కావడానికి గ్రామస్తులు, భక్తులు అన్ని విధాలుగా సహకరించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు.

సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పి.హరినాథ్ రెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర - చిత్తూరు: సిపిఐ జాతీయ మహాసభల్లో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చిత్తూరు జిల్లాకు చెందిన కామ్రేడ్ పి.హరినాద్ రెడ్డి సభ్యులుగా ఎన్నిక కావడం కావడం పట్ల చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు హరినాథ్ రెడ్డి ఒక కార్మికుడిగా ఉంటూ కార్మిక నాయకుడై ఏఐటియుసి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కార్మిక వర్గం కోసం హక్కుల కోసం సంక్షేమం కోసం పనిచేస్తూ సిపిఐ పార్టీలో ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా బాధ్యతలో ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ప్రజాసంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన హరినాథ్ రెడ్డి ప్రజా సమస్యల పైన కార్మికుల సమస్యల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు పై ప్రజా ఉద్యమాలు నిర్వహించి కార్యకర్తలకు దిక్సూచిగా ఉండి పార్టీని ముందుకు తీసుకుపోవాలని తెలిపారు.

ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కేవీ చౌదరి నియామకం

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరుపతికి చెందిన కె.వి చౌదరి నీ ఎన్నుకున్నట్లు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర నేతలు ప్రకటించారు. శనివారం విజయవాడలో ఓ ప్రైవేట్ హోటల్లో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తిరుపతికి చెందిన కె.వి చౌదరి గతంలో రాయలసీమ జోన్ చైర్మన్ గా కొనసాగారు. తాజాగా ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కె.వి చౌదరి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడం పట్ల తనపై మరి ఎంత బాధ్యత పెరిగిందని చెప్పారు. ముఖ్యంగా వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఉండే వ్యాపారుల సంబంధించిన ఏదైనా సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా వారి సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ అనుసంధానంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జీఎస్టీ సంబంధించిన సమస్యలు ఏదైనా ఉంటే వ్యాపారులకు నివృత్తి చేసి సమస్య లేకుండా చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావడం పట్ల రాష్ట్ర నేతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక అనంత లా కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా చైర్మన్ అనంత రవి,మూడవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎం గురునాథ్,ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి రాంగోపాల్ హాజరై విద్యార్థులకు అనంత రాజమ్మ మెమోరియల్ గోల్డ్ అండ్ సిల్వర్ మెడల్స్ ను మెరిట్ స్టూడెంట్స్ కి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ఎంతో కీలకమని, సమాజ సేవే లక్ష్యంగా నిబద్ధతో పనిచేయాలని సూచించా రు.విజయం అనేది మార్కులు లేదా పతకాలతో కాదు.న్యాయ రంగంలో బాధ్యతాయుత పాత్రను పోషించడం,సమాజానికి సేవ చేయడం ఇవే నిజమైన విజయం. జ్యుడిషియల్ ఆఫీసర్ గా అయినా,లా ఆఫీసులో అయినా,లేదా న్యాయ వ్యవస్థలోని ఏ పదవిలో అయినా సేవ చేయగలగడం విజయానికి నిజమైన ప్రమాణం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిరి కుమార్,వైస్ ప్రిన్సిపాల్ శారదా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీల్లో నాటు బాంబుల కలకలం - వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ రాజ ఇండ్ల వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా వెదురు కుప్పం మండలం పాత గుంట దగ్గర ఉన్నటువంటి ముట్టాలం గ్రామానికి చెందిన. రామచంద్రయ్య కుమారుడు రాజశేఖర్ అనే వ్యక్తి దామలచెరువు నుండి నాటు బాంబులు తయారు చేసుకొని ద్విచక్ర వాహనంలో వస్తుండగా పోలీసులు వాహనాల తనిఖీలలో బయటపడ్డాయి తీరా అతని పట్టుకొని విచారించగా వెదురుకుప్పం మండలం పాతగుంట పరిసర ప్రాంతా ల్లో అడవి పందులకు నాటు బాంబులు పెట్టి వేటాడడం కోసం తీసుకొని వస్తున్నట్లు తెలిపారు. పెనుమూరు ఎస్సై వెంకట్ నరసింహ అతని పట్టుకుని విచారించి అతని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దేశ పురోగతిలో తిరుపతి ఐఐటీ ప్రధాన భూమిక: ఎంపీ మద్దిల గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : దేశ పురోగతిలో తిరుపతి ఐఐటీ ప్రధాన భూమిక పోషిస్తుందని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి ప్రశంసించారు. తిరుపతి ఐఐటీ శాశ్వత క్యాంపస్ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ.2313 కోట్ల అంచనాలతో ఫేజ్-బీ పనులకు శనివారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో భూమి పూజ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి ఐఐటీ రెండో దశ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం ఈ ప్రాంతానికి గర్వకారణమ న్నారు. అలాగే చారిత్రక రోజన్నారు. ఇది కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాదు యువత ఉజ్వల భవిష్యత్ నిర్మాణమన్నారు. ఇందుకో సం సుస్థిరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థుల ఆవిష్కర ణలకు, పరిశోధనలకు కొత్త దారులు తీసుకువస్తున్న ప్రాజెక్టుగా ఆయన అభిప్రాయపడ్డారు. తక్కువ సమయంలోనే ఐఐటీ పరిశోధన ఫలితాలు అందుతున్నాయని ఆయన ప్రశంసించారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన డీఆర్డీఓ, టాటా, జేఎస్‌డబ్ల్యూ లాంటి సంస్థలతో తిరుపతి ఐఐటీ సమన్వయంతో ముందుకెళుతూ పరిశ్రమలకు బలం చేకూర్చి, స్థానిక ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావాన్ని చూపిందన్నారు. అదే సమయంలో ఈ ప్రాంతంలోని మామిడి, టమాటా రైతులకు ఉపయోగపడేలా ఆహార ప్రాసెసింగ్ రంగంపై కూడా ఐఐటీ తిరుపతి దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగానికి కూడా తన పరిశోధన ఫలాల్ని అందిస్తోందని ఆయన కొనియాడారు. దీని ద్వారా రైతులకు సాంకేతికత, ఆవిష్కరణలు, వృద్ధి అందుబాటులోకి వస్తాయన్నారు. రెండో దశలో సుమారు 2,500 మంది విద్యార్థులకు సేవలందించనున్న ఈ సంస్థ యువతకు, ప్రాంత అభివృద్ధికి గొప్ప తోడ్పాటు అందిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టును ఆమోదించి తిరుపతికి కేటాయించినందుకు గాను ప్రధానమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశానికి నిజమైన దూరదృష్టి గల నాయకుడైన ఆయన ఎప్పుడైనా తిరుపతి అభివృద్ధి కోసం కోరినప్పుడు అపారమైన సహకారం అందిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల తరపున ఆయనకు కృతజ్ఞ తలు తెలియజేస్తున్నామని ఎంపీ మద్దిల గురుమూర్తి పేర్కొ న్నారు.ప్రధాని చొరవతో అభివృద్ధి పనులు చేపట్టడంతో విద్యార్థులు తమ కలల్ని సాకారం చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. దేశాన్ని ముందుకు నడపడంలో ఐఐటీ నుంచి వచ్చే యువత కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. మరీ ముఖ్యంగా తన సొంత మండలంలో ఉన్న ఐఐటీకి అదనపు సౌకర్యాలు కల్పించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలన్నారు. గతంలో వైసీపీ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి ఐఐటీ మొదటి ఫేజ్ నిర్మాణానికి ఎంతో తోడ్పాటు అందించారన్నారు. దేశం ప్రగతి పథంలో ముందుకెళ్లడానికి ప్రత్యేక భూమిక తిరుపతి ఐఐటీ పోషిస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషంగా, గర్వంగా వుందన్నారు.

జీఎస్టీ తగ్గుదలపై ప్రజల్లో అవగాహన

- ఎంపీడీవో వాసుదేవరావు

విశాలాంధ్ర - పాకాల: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జి.ఎస్.టి ప్రభావంతో తగ్గనున్న వస్తువుల వివరాలపై పాకాల మండల వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీతో అనేక వస్తువులు ధరలు తగ్గాయని జిల్లా అధికారుల ఆదేశాలతో మండలంలోని గ్రామ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని ప్రజల ఇళ్ల వద్దకు వెఎస్టి ప్రభావంతో తగ్గిన వస్తువుల వివరాలు ధరల వ్యత్యాసం ను వివరించి ప్రజలు అవగాహన కల్పించి వాటి వల్ల ప్రజలకు ఆర్థికంగా లాభం చేకూరేలా చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులు ఒక టీమ్ లా ఏర్పడి ఒక్కొక్క రోజు ఒక పంచాయతీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిగించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

మేము సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు మంజూరు చేయండిసారూ

- తహసీల్దార్‌కు వినతి

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బళ్ల గ్రామ పంచాయతీ కి చెందిన సుమారు 14 మంది దళారులు మరియు మైనారిటీ లకు 2007 వ సంవత్సరంలో బంజరు భూమికి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని అయితే ఆ భూములు ఇప్పటికీ సరిహద్దు రాష్ట్రమైన తమిళనాడు కు చెందిన ముగ్గురి పేర్లతో ఉందని 2007 లోనే వారి పేర్లను రద్దు చేసి ఆ భూమి మా పేర్లతో పట్టాలు ఇవ్వడం జరిగిందని అప్పటి నుండి సాగుచేసుకుంటున్నా ఆన్లైన్ లో తమ పేరు నమోదు కాలేదని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మండల తహసీల్దారు కు వినతిపత్రం అందజేసినట్లు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారుల పేర్లను ఆన్లైన్ లో నమోదుచేసి ఈ బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో బాధితరైతులు తదితరులు పాల్గొన్నారు

శిల్పారామంలో దసరా ఉత్సవాలు

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర -తిరుపతి కల్కెక్టరేట్: తిరుపతి శిల్పారామంలో దసరా ఉత్సవాల భాగంగా 5 రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. వీటిలో భాగంగా, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 27న శనివారం ప్రత్యేక భరతనాట్యం నృత్య ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు శ్రీ శివాలయా నదనపల్లి, చెన్నై తరపున నిర్వహించిన ఈ ప్రదర్శన కళాభిమానులను మంత్ర ముగ్ధులను చేసింది. నిరుత్యకళ తిలకం ప్రియాంక గురువుగా, వారి శిష్యులు పుష్పాంజలి, మురళీధర కావుతువం, గోకులం యమున్నై, శ్రీహరి స్తోత్రం, దశావతారం, మీనాక్షి తాయే,

తిల్లానా (నటభైరవి), మంగళంతో సహా 20 పాటలపై నృత్యాలను అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారి (డిటిఓ) ఎం.జనార్దన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనను శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శాలువాతో సన్మానించారు. అనంతరం డిటిఓ నాట్య గురువు ప్రియాంక కి శాలువా సత్కారం చేసి, ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథి జనార్దన రెడ్డి ప్రపంచ పర్యాటక దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ఆరోగ్యమే సంపద

విశాలాంధ్ర-గంగవరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం శనివారం వైద్యులు శ్రీనివాసులు నిర్వహించారు. కార్యక్రమంలో పలమనేరు ఏరియా ఆసుపత్రి సూపర్ నెట్ డాక్టర్ మమతా రాణి ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ యుగంధర్ గైనకాలజిస్ట్ పాల్గొన్నారు. వీరు అన్ని రకాల వ్యాధులకు ప్రాథమిక పరీక్ష నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా స్త్రీలకు క్యాన్సర్ సంబంధించి ప్రాథమిక పరీక్ష నిర్వహించి వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్లు అలాగే ప్రతిరోజు వ్యాయామం ధ్యానం చేసుకోవాలని తెలిపారు. అలాగే బయట దొరుకు ఆహార పదార్థం తినరాదని స్థానికంగా దొరకు ఆకుకూరలు చిరుధాన్యాలు తీసుకోవాలని సలహాలు సూచనలు చేశారు. వీరి వెంట వైద్యులు డాక్టర్ లహరి వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

గాయత్రి దేవి అవతారంలో బంగారమ్మ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోని బంగారమ్మ ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాలైన పుష్పాలతో అమ్మ వారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని గాయత్రి దేవి అలంకారంలో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉభయ దారులుగా నవీన శ్రీనివాసా దినేష్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే.ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

సీఎం ఆదేశాలతో బంగారు కుటుంబాల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-కుప్పం: సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బంగారు కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని కౌన్సిలర్ జాకీర్ పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ మూడవ వార్డు సచివాలయంలో ఆయన దత్తత తీసుకున్న బంగారు కుటుంబంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దత్తత తీసుకున్న కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తగు చర్యలు తీసుకుంటామని, ప్రథమంగా వారికి ప్రభుత్వ పథకాలలో లబ్ధి కలిగిస్తామని ఆయన తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పక్కా ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం వాస్తవ్యులు ఎన్ రవి, మధు దంపతులు, ఆధ్వర్యంలో శనివారం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. అన్నదానం తోపాటు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఇదేవిధంగా ప్రతి ఏట నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో రవి కుమార్ భవిత, కుమారుడు నితిన్ రెడ్డి, పర్యవేక్షకులు ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

యూరియా విక్రయాల్లో జాగ్రత్తలు పాటించాలి

ఎరువుల డీలర్ల సమావేశంలో వ్యవసాయ శాఖ ఏవో మురళి

విశాలాంధ్ర-సత్యవేడు: రైతుల నుంచి పట్టాదారుపాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని యూరియా విక్రయించాలని సత్యవేడు వ్యవసాయ శాఖ ఏవో మురళి కోరారు. శనివారం స్థానిక ఆత్మ భవనంలో యూరియా విక్రయాల మార్గదర్శకాలపై ఆయన ఎరువు దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మురళి మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందన్నారు. మండలంలో నాలుగు వేల ఎకరాల వరకు వరి సాగు అవుతుంది అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే వెయ్యి బస్తాల యూరియా రైతు సేవా కేంద్రంలోనూ, ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎకరాకు ఒక బస్తా చొప్పున యూరియా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది పంట సాగు అనుసరించి మూడుసార్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఒక బస్తా యూరియా 267 రూపాయలకు రైతులు కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఇరుగుళం, సిరణంబూదూరు తదితర రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు. అయితే సంబంధిత ఎరువుల డీలర్స్ ఒక రైతుకు ఐదు బస్తాలకు మించి యూరియా విక్రయించడానికి వీల్లేదు అన్నారు.ఐదు బస్తాలుకు మించి యూరియా అవసరమైన రైతులు వ్యవసాయ అధికారులు సంప్రదించి అనుమతి తీసుకోవాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకున్న డీలర్స్ వాటిపైన ఆధార్ నెంబరు,ఫోన్ నెంబరు, పంట విస్తీర్ణం, యూరియా బసాల సంఖ్య తప్పకుండా రాయాలన్నారు. ఈ నిబంధనలు పాటించని డీలర్స్ వారి లైసెన్సు రద్దు చేసే అవకాశాలు ఉందన్నారు. ఎరువులు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టరు తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ సమాజంలో వ్యవసాయ అసిస్టెంట్లు పూర్ణచంద్ర, సవిత, దుర్గ, పలువురు ఎరువుల డీలర్సు పాల్గొన్నారు.

జీడి నెల్లూరు అభివృద్ధిపై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే థామస్

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నియోజకవర్గం అభివృద్ధిపై హలో అంశాలు చర్చించారు. ఇందులో భాగంగా కార్వేటి నగరం నుండి పచ్చికాపలం వరకు సింగల్ రోడ్డును అభివృద్ధి చేయాలని సీఎంకు వివరించారు. అదేవిధంగా పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లభించే చూడాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కార్వేటి నగరం మండల సింగల్ విండో చైర్మన్ మాది రాజు జనార్దన్ రాజు, పారిశ్రామికవేత మురళీకృష్ణ, జిల్లా యాదవ సాధికార సంఘం అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పలువురు సీఎం చాంబర్ నందు కలిశారు.

శ్రీలలితాదేవి అలంకరణలో సర్వమంగళ దేవి

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని శ్రీకళ్యాణ వీరభద్రస్వామి ఆలయంలో విజయ దశమి నవరాత్రి ఉత్సవాలు వైభవ్వేతంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా శనివారం సర్వ మంగళ దేవి శ్రీ లలితాదేవి పుష్పాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త ఇందూరి రవికుమార్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న ప్రారంభ మైన విజయదశమి నవరాత్రి వేడుకలు అక్టోబర్ మూడవ తేదీ వరకు కొనసా గునుంది. ఈ నేపథ్యంలో శనివారం సర్వమంగళ దేవికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకు మునుపు సర్వమంగళ దేవి అమ్మవారిని వివిధ పరిమళభరిత పుష్పాలతో అలంకరించారు. దీంతో అమ్మవారు శ్రీలలితా దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చింది. విజయదశమి నవరాత్రుల వేడుకలు పురస్కరించుకొని పట్టణంలోని భక్తులు ఆలయాన్ని సందర్శించి శ్రీలలితాదేవికి పూజలు జరిపారు. ఆలయాన్ని సందర్శించిన సందర్శించిన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.

లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారంలో నైనేరమ్మ

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని డిఎం పురం పంచాయతీ దేరాకండిగా గ్రామం నందు వెలసి ఉన్న నై నేరమ్మకు శనివారం ఉదయం అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలను అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉభయ దారులుగా సాఫ్ట్వేర్ ఉద్యోగులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెంకటేష్, వి గోపి, ఎమ్మెస్ వెంకటేష్, ఎమ్మెస్ నవీన్, కే.రాజు, కే.సుకుమార్, సి.వంశీకృష్ణ, పి.మోహన్, పి.వినోద్, ఆలయ ధర్మకర్త బుర్ర ఆనందుడు, కే.భాస్కర్, కే.బొబ్బిలి, కే.వాసు, అర్చకులు ఏలుమలై గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్చ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం డి.ప్రకాష్, సరళ దంపతులు వారి కుమారునికి తులాభారం వేయడం జరిగింది.

ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో శనివారం స్వస్థ నారీ స్వస్తక పరివార్ అభియాన్ కార్యక్రమంలో మెగా క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్యులు స్త్రీల ఆరోగ్యంపై అవగాహన, గర్భవతులకు పలు పరీక్షలు, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ రక హీనత స్క్రీనింగ్ పరీక్షలు వంటి పరీక్షలు నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ మణి, వైద్యులు విజయలక్ష్మి శ్రీదేవి, మునిశ్రావణి, నర్సింగ్ సూపరింటెండెంట్ రత్నకుమారి, అస్పత్రి అభివృద్ధి కమిటీసభ్యులు రమేష్, వినయ్. సుమతి, అంగన్వాడీ కార్యకర్తలు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసమానతలను ఎదిరించిన గుర్రం జాషువా

విశాలాంధ్ర-పుత్తూరు: సమాజంలోని అసమానతలపై గుర్రం జాషువా రాజీలేని పోరాటం చేశారని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. సెప్టెంబర్ 28వ తేదీ గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రజాకవి గుర్రం జాషువా జయంతి సభను నిర్వహించారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన జాషువా అంటరానితనం అనే దురాచారం వల్ల అనేక బాధలు ఎదుర్కొన్నారని, జాషువాకు పేదరికం సహనాన్ని కులతత్వం ఎదిరించే లక్షణాన్ని నేర్పించాయని ప్రిన్సిపల్ తెలిపారు. జాషువా రచనల్లో అంటరానితనంకు వ్యతిరేకంగా పోరాడి తనను తాను విశ్వనరుడుగా జాషువా ప్రకటించుకున్నారని ఇతర వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ పి. వెంకటేశన్, డాక్టర్ మన్యం నరసింహులు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలన పై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ మాట్లాడుతూ అట్రాసిటీ యాక్ట్ గురించి మరియు పేదరిక నిర్మూలన గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన కల్గి ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ,సీనియర్ సివిల్ జడ్జి రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సులోచన రాణి, ప్యానెల్ అడ్వకేట్. మహబూబ్ బాషా, గూడూరు బార్ మెంబెర్స్, కోర్ట్ సిబ్బంది, పోలీస్‌లు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పెట్టే అమ్మ అన్నపూర్ణేశ్వరి చౌడేశ్వరి

విశాలాంధ్ర-పుంగనూరు: అత్యంత వైభవం గా జరుగుతున్న చదల్ల శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి విజయదశమి ఉత్సవాలలో అమ్మవారు శనివారం శ్రీ అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిచ్చారు. ఉదయం విష్ణుసూక్త హెూమం శ్రీ చౌడేశ్వరి హెూమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఉష్మశ్రీ దంపతులు, వారి కుమారులు విజయాదిత్య రెడ్డి విక్రమాదిత్య రెడ్డి లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఎన్వీఆర్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఎన్.వి.ఆర్ టెన్నిస్ బాల్ క్రికెట్ కప్ సందర్భంగా జిల్లా నుంచి వచ్చిన వివిధ జట్ల మధ్య పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. కార్యక్రమాలలో చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వైయస్సార్సీపి వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదివారం ఉదయం 9 గంటల నుండి వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమాను లకు అందుబాటులో ఉండను న్నారు. ఈ మేరకు ఆయన కార్యాలయం వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆన్లైన్ డైలాగ్ క్విజ్ పోటీలు

ప్రధానమంత్రితో నేరుగా మాట్లాడే అరుదైన అవకాశం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూచన మేరకు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా "వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వివివైఎల్డి)" లో భాగంగా యువత కోసం ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా సెట్విన్ సిఇఓ డా.పి.యశ్వంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్విజ్ పోటీల్లో విజేతలైన యువతి, యువకులు న్యూఢిల్లీ భారత్ మండపంలో జరిగే మెగా ఈవెంట్లో పాల్గొనే అవకాశం పొందడంతో పాటు దేశ ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు, సీనియర్ అధికారులు, ఇతర జాతీయ నాయకుల సమక్షంలో తమ ఆలోచనలను నేరుగా ప్రదర్శించే ప్రత్యేక అవకాశాన్ని పొందుతారని ఆయన తెలిపారు. ఆసక్తి గల యువత అక్టోబర్ 15వ తేది వరకు నిర్వహించే వివివైఎల్డి క్విజ్లో పాల్గొనాలని, ఇందుకోసం https://mybharat.gov.in/quiz వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

చెత్త సేకరణ వాహనం ప్రారంభం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లి హరిజనవాడ లో కేంద్ర ప్రభుత్వ పథకం పీఎంఏజీవై నిధులతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ ఈ ఆటో వాహనాన్ని శనివారం ప్రారంభించారు. ఇందుకోసం 3 లక్షల పదివేలు రూపాయలు వెచ్చించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, స్థానికుల సమక్షంలో ఆటోకి ఆలయం వద్ద పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్,డిప్యూటీ ఎంపీడీవో బాలసుబ్రమణ్యం, యువనాయకులు భాష్యం సతీష్ నాయుడు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు సోమశేఖర్ రాజు, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి పాముల శేషాద్రికుమార్, సీనియర్ నాయకులు వెంకటరమనాయుడు, గోవిందయ్య, బూత్ కన్వీనర్ బొగ్గల పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి జిన్నా, రెడ్డి కుమార్, నాగార్జున, వికాస్, వార్డ్ మెంబర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాము, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో ఊబకాయం రాకుండా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-తొట్టంబేడు: పిల్లలో ఊబకాయం రాకుండా జాగ్రత్తలు పాటించాలని శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ అన్నారు. సోమవారం తొట్టంబేడు మండలం ఈఎస్ పాళెం సచివాలయంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకున్యూట్రిషన్ ఫుడ్ గురించి అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగే ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు లేకపోవడం ఎత్తు లేకపోవడం ఉండవలసిన బరువు కన్నా మరీ ఎక్కువ బరువు ఉండడం వీటి గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడి వర్కర్స్ ఫుడ్ స్టాల్ ప్రదర్శన చేశారు, 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమము మండలంలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 16 వరకు అన్ని అంగన్వాడి కేంద్రం నందు నిర్వహించబడుతుందని చెప్పారు. స్వస్తినారి స్వశక్తి పరివార్లో భాగంగా వైద్య అధికారులు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ రక్త పరీక్షలు రక్తహీనత పై అవగాహన కల్పించారు గర్భిణీ బాలింతలకు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలన్న విషయం గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి.మారియమ్మ, పంచాయతీ సెక్రెటరీ శివకృష్ణ, మహిళా పోలీస్ త్రివేణి, హెల్త్ మేల్ సూపర్వైజర్ టి.నాగేంద్ర బాబు, సిహెచ్ కుమార్ ఇందువందన, ఏఎన్ఎం యమునా, ఆశా వర్కర్లు సుమలత, దుర్గమ్మ, రుక్మిణమ్మ, రాజమ్మ, అనసూయ, అంగన్వాడీ వర్కర్స్ మంజుల, మన్నెమ్మ, గర్భవతులు బాలింతలు తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంప్రదాయ ఆహారంతో ఆరోగ్యం

-డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంప్రదాయ ఆహారాన్ని తీసుకోవడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరిలో శనివారం తేజోరస సంస్థ ఆధ్వర్యంలో ఆహారోగ్యం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంప్రదాయ ఆహారాన్ని వాడాలని తెలిపారు. ప్యాకింగ్ చేసిన ఆహారాన్ని వాడడం వల్ల ప్రజలు వ్యాధులకు గురవుతున్నారని, మార్కెట్లో లభించే ప్యాకింగ్ ఆహారాన్ని వాడడం మానేయాలని సూచించారు. సంప్రదాయ ఆరోగ్యంపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలని ఆయన సంస్థ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జగదీశ్వర్ రెడ్డి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎమ్మెస్ ప్రసన్నకుమార్ ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంఈఓ వేణుగోపాల్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు ఆర్ఐ దాము పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల ఎస్సీ ఎస్టి మండల నాయకులతోపాటు ప్రజలు పాల్గొని తమసమస్యలను తెలియజేశారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులచే దళితులకు వస్తున్న ప్రభుత్వ సంబంధిత స్కీములను తెలియజేయడం జరిగినది. ఇరిగేషన్ విద్యుత్ రెవిన్యూ ఐసిడిఎస్ ద్వారా వెలుగు సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యా శాఖల లో ఉన్నటువంటి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల పనితీరును కూడా తెలపడం జరిగినది. కరువు పనులకు గాను పేదలకు పని దినాలను పెంచాలని తద్వారా ఎస్సీలను గుర్తించి వారికి పని కల్పించడంలో చొరవ తీసుకోవాలని దళిత నాయకులు సంబంధిత అధికారికి తెలియజేశారు. ప్రైవేట్ స్కూళ్ల యందు ఎస్సీ ఎస్టీలకు రావలసిన కోటాను అమలు చేసే బాధ్యత సంబంధిత మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ దేనని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

వస్తువుల ధరల తగ్గింపుపై అవగాహన

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సూచనల మేరకు వెంకటగిరి పట్టణ పార్టీల ఆధ్వర్యంలో పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా వివిధ వస్తువులపై తగ్గింపుపై కేంద్రం లో ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాల వలన రాష్ట్ర ప్రజలకు అందే లాభాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లే ఉద్దేశంతో ప్రజలకు మరియు దుకాణాల యాజమాన్యంకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, చేనేత రాష్ట్ర డైరెక్టర్ శ్రీరామదాసు గంగాధరం, ఛైర్మన్ పునుగోటిస్తున్నాను, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, పి రాజేశ్వరరావు దొంతు వెంకట మునిరత్నం అవ్వారు సత్యనారాయణ చలపతి వెంకటరమణ కెవికె ప్రసాద్ రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, యూనిట్ ఇంచార్జిలు, పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ ఇంచార్జీలు, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

9 మరియు 11వ తరగతిలో నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు అక్టోబర్ 7 చివరి తేదీ

- 2025 సైనిక్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకుతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించిన విశ్వం విద్యార్థులు
- 2025 నవోదయ ఫలితాల్లో 69 సీట్లు సాధించిన ఏకైక విద్యా సంస్థ విశ్వం

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం స్కూల్ నందు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సుకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో విశ్వం విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. యన్.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి విశ్వం విద్యా సంస్థల నందు విద్యార్థులకు సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ ఎంట్రన్స్ టెస్ట్ లకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సాధిస్తు విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తూ విద్యే ప్రథమ ధ్యేయంగా బోధిస్తున్నట్లు తెలిపారు. 2025 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 6 మరియు 9వ తరగతిలో ప్రవేశము కొరకు జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్ష ఫలితాలోను తిరుపతి విశ్వం విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకుతో పాటు 66 సీట్లు సాధించి సంచలన ఫలితాలు నమోదు చేశారు అని తెలిపారు. 6వ తరగతి గణితంలో 150/150 మార్కులు మరియు ఇంటలిజెన్స్ టెస్ట్ లో 50/50 మార్కులు, 9వ తరగతి గణితంలో 200/200 మార్కులను విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు సాధించడం మన రాష్ట్ర విద్యాశాఖకే గర్వకారణమని తెలియజేశారు. 2026-27 విద్యా సంవత్సరంలో 9 మరియు 11వ తరగతిలో నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు చివరి తేదీ 07 అక్టోబర్ 2025 వరకు అని తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించి మరిన్ని వివరాల కొరకు 86888 88802 / 93999 76999 ఫోన్ నంబర్లను మరియు వరదరాజనగర్ లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రంను సంప్రదించగలరు అని తెలిపారు.

గోవింద సేవా మండలి సేవా కార్యక్రమాలలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: కూచివారిపల్లెకు చెందిన శ్రీ గోవింద సేవా మండలి సభ్యులు ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీనివాస మంగాపురం శ్రీవారి మెట్టు ప్రాంతంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు, భజన సంకీర్తనలు పలు సేవా కార్యక్రమాలు చేస్తుండటం ఆనవాయితీ. ఈ సేవా కార్యక్రమాలలో శనివారం తుడా ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పూజలు చేసి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దివాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.

శాకాంబరీ దేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున శాకాంబరీ దేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. బోయకొండకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఉచిత అన్నదానాలు ఆలయ ఈవో ఏకాంబరం దగ్గరుండి ఆలయ సిబ్బందికి అందరికీ అందేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తోట సుధాకర ప్రసాద్ వర్ధంతి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా పనిచేసి, రెవిన్యూ శాఖకు, సంఘానికి విశిష్ట సేవలు అందించిన తోట సుధాకర ప్రసాద్ 24వ వర్ధంతిని శనివారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో తిరుపతి జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్మరించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రను వివరించే పుస్తకాన్ని ముద్రించి, కొత్త తరం రెవిన్యూ ఉద్యోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి అశోక్ రెడ్డి, రూపచంద్ (కోశాధికారి), భాస్కర్ (కలెక్టర్ కార్యాలయ యూనిట్ అధ్యక్షులు), రెవిన్యూ ఉద్యోగులు ఉషారాణి, వెంకటరమణ, పవన్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో ఘనంగా దసరా పూజలు

విశాలాంధ్ర-పుత్తూరు: దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పుత్తూరు సిద్ధార్థలో యాజమాన్యం అధ్యాపకులు విద్యార్థులు కలిసి విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించినారు చైర్మన్ డాక్టర్ అశోక్ రాజు వైస్ చైర్మన్ ఇందిర వేణి అధ్యాపకులు విద్యార్థులు సరస్వతి పూజలు నిర్వహించారు అరగంట పాటు సరస్వతి శ్లోకాలుతో పూజలు నిర్వహించిన అనంతరం 108 మందికి ఆకు వక్క పసుపు కుంకుం జాకెట్లు అందించారు పూజలు అనంతరం కోలాటంతో ప్రదర్శించినారు తర్వాత అందరికీ ప్రసాదాలు అందించినారు. ఈ సందర్భంగా చైర్మన్ అశోక్ రాజు మాట్లాడుతూ ప్రస్తుతం నవరాత్రులు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా విజయదశమి సరస్వతి పూజలు నిర్వహించామని విద్యార్థులకు అధ్యాపకు లకు ఈ విజయదశమి సందర్భంగా విజయాలు అన్నిటి అందుకోవాలని వారు ఆయుష్ ఆరోగ్యంతో క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించాలని తెలిపారు. ఈ పూజల్లో చైర్మన్ అశోక్ రాజు వైస్ చైర్మన్ ఇందిర వేణి ప్రిన్సిపాల్ జనార్ధన్ రాజు మధు హెచ్ఓడీలు అధ్యాపకులు విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉభయదారులకు సత్కారాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున శాకాంబరీ దేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ భక్తులకు దర్శనమిచ్చారు బోయకొండకు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఉచిత అన్నదానాలు ఆలయ ఈవో ఏకాంబరం దగ్గరుండి ఆలయ సిబ్బందికి అందరికీ అందేలా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అర్చక సిబ్బంది ఉభయదారులుగా పద్మావతి రెడ్డి ప్రకాష్ శ్రీనివాసులు సుమలత హనుమాన్ సెట్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

అంధుల గోల్ బాల్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్ర జట్ల ప్రతిభ

విశాలాంధ్ర-వెంకటగిరి: మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ వేదికగా సెప్టెంబర్ 26 నుండి 29 వరకు జరుగుతున్న మొదటి యూత్ (బాలుర మరియు బాలికల) జాతీయ స్థాయి అంధుల గోల్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్లు తమ ప్రతిభతో కీర్తిపతాకాలు ఎగురవేస్తున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రం తరపున బాలుర మరియు బాలికల జట్లు పాల్గొంటున్నాయని రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి పెంచల నరసయ్య తెలిపారు. ఈ పోటీలకు బాలుర జట్టుకు ఖలీల్ కోచ్‌గా, బాలికల జట్టుకు సోమేశ్వరరావు కోచ్‌గా బాధ్యతలు చేపట్టారు అని సంఘం ఫౌండర్ ముప్పాళ్ళ శేషగిరి వెల్లడించారు. అద్భుత ప్రదర్శన చేసిన ఆంధ్ర జట్లు: శనివారం జరిగిన రెండు మ్యాచ్‌ల్లో ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు గెలుపు పరంపర కొనసాగిస్తూ ప్రతిభను చాటింది: మొదటి మ్యాచ్: ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ ఉత్తరప్రదేశ్ 11 గోల్స్ – ఆంధ్రప్రదేశ్ 21 గోల్స్ 10 గోల్స్ తేడాతో ఆంధ్ర జట్టు ఘన విజయం రెండో మ్యాచ్: ఆంధ్రప్రదేశ్ పంజాబ పంజాబ్ 4 గోల్స్ ఆంధ్రప్రదేశ్ 9 గోల్స్‌మరో స్పష్టమైన విజయం ఈ విజయాలతో ఆంధ్ర జట్టు గ్రూప్ దశలో అగ్రస్థానానికి చేరుకుంది. జట్టులోని ఆటగాళ్ల సమష్టి కృషి, వ్యూహాత్మక ఆటతీరు గమనార్హం. రక్షణలో కట్టుదిట్టుతనం, దాడుల్లో వేగం, సమన్వయంతో ఆంధ్ర జట్టు తమ శైలిని ప్రదర్శిస్తోంది. ఈ సందర్భంగా బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి మురళి, ఉపాధ్యక్షులు చింటూ గణపతి, వాసుదేవరావు, నగేష్ తదితరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జట్లు తమ ప్రతిభను జాతీయ స్థాయిలో నిరూపించి పతకాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-రేణిగుంట: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పరిశుభ్రమైన పల్లె కోసం అందరూ కృషి చేయాలని హెల్త్ సూపర్వైజర్, పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్ర తెలియజేశారు. శనివారం రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని అన్నా నగర్ నందు ఫీవర్ సర్వే, లార్వా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిల్వ ఉంటే దోమలు ఉత్పత్తి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. కాశి వడపోసిన నీళ్లు మాత్రమే తాగాలన్నారు. దోమలు నివారణ కోసం దోమతెరలు వాడాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందాలన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో కొబ్బరి చిప్పలు, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, పూల కుండీలు వద్ద నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు ఐదు రోజులు మించి నీళ్లు నిలువ ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు మేరీ,ఆరోగ్య కార్యకర్త, ఎం. ఎల్. హెచ్. పి. ప్రవంతి, ఏ.ఎన్.ఎం. రేవతి, ఆశా కార్యకర్త లు పద్మావతి, అశ్విని, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏనుగు భయంతో ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర-పాకాల: ఒంటరి ఏనుగు తమ పంట పొలాల సమీపంలోకి ప్రవేశించిందనే సమాచారంతో పాకాల మండలం పది పల్లె బయలు గ్రామపంచాయతీ పుల్లావాండ్లపల్లె రైతులు భయంతో ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం రాత్రి ఒంటరి ఏనుగు పులిచర్ల మండలం కల్లూరు ఘాట్ రోడ్డు మార్గంలోని అటవీ ప్రాంతం వైపు నుండి పుల్లావాండ్ల పల్లె వైపు రావడంతో అటవీ శాఖ అధికారులు దీనిని గుర్తించి పుల్లావాండ్లపల్లె రైతులకు హెచ్చరికలు జారీ చేశారు. గత కొంతకాలం నుండి ఏనుగుల బెడద లేకుండా ప్రశాంతంగా గడిపిన రైతులు ఈ సమాచారంతో భయాందోళనకు గురవుతున్నారు. తమ పంటలపై ఏనుగు దాడి చేస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఒంటరి ఏనుగు కావడంతో మరింత భయాందోళనకు గురవుతున్నారు. అటవీ అధికారులు తక్షణమే స్పందించి ఏనుగును ఈ ప్రాంతం నుండి తరిమివేయాలని కోరుతున్నారు.

డెంగీ, మలేరియా, క్యాన్సర్‌కు రక్త పరీక్షలు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని చలమంగలం పంచాయతీ గ్రామాలలో శనివారం స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు సందర్భంగా చలమంగలం పంచాయతీ లో రక్త పరీక్షలు షుగర్‌కి పరీక్షలు బిపి, డెంగ్యూ అండ్ మలేరియా టెస్ట్ చేపట్టారు క్యాన్సర్ పైన అవగాహన మరియు స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందరికీ ఆరోగ్య సలహాలు, మంచి పోషక ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు తెలుపడం జరిగినది, సీజనల్ వ్యాధులు చర్మ వ్యాధులు గురించి వివరించడం మాత్రలు, సిరప్స్, ఇవ్వడం జరిగినది. ఈ ప్రోగ్రామ్‌కు డా. మురళీ మెడికల్ ఆఫీసర్ పెద్దపంజాని, సూపర్వైజర్, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుడుని కోల్పోవటం దురదృష్టకరం

డిసిఎంఎస్ చైర్మన్ పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు మృతి తెదేపా పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుడుని కోల్పోవటం నిజంగానే దురదృష్టకరం. ఆయన మృతి ఆ పార్టీకి తీరని లోటు అనే చెప్పవచ్చు. ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టిలో పడటం ఒక ఎత్తు అయితే తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో అప్పటి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను మండల అధ్యక్షులుగా సుదీర్ఘ పోరాటం చేస్తూ ఎండగట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మొదట తన సతీమణి మునిలక్ష్మిని పనపాకం పంచాయతీ సర్పంచ్ గా గెలిపించుకోవడం తరువాత ఆయన ఐతేపల్లి సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నిక కావటం తెలుగుదేశం పార్టీకి అన్నీ తానై ముందుండి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత శాసనసభ్యులు పులివర్తి నాని తో సత్ సంబంధాలను కలిగి ఉండటంతో ఇటీవల డిసిఎంఎస్ చైర్మన్ పదవిని పొందిన కొద్ది నెలలకే ఆయన పరమపదించటం పార్టీ శ్రేణులకు, పార్టీకి మింగుడు పడటంలేదు. మండలంలో అన్ని వర్గాలను కలుపుకొని పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా నడపటం ఆయనకే దక్కిందని పలువురు పార్టీ సీనియర్ నాయకులు బాహాటంగానే కొనియాడుతుండటం విశేషం. తమ ఇద్దరు కుమార్తెలలో ఓ కుమార్తె అనారోగ్యం పాలు కావడంతో ఆమెకు వైద్య సేవలు అందించటం, వెంటనే తండ్రి అనారోగ్యం పాలు అయ్యి సమస్యలు చుట్టి ముట్టడం తీరా తానూ అనారోగ్యం పాలు అయినప్పటికీ వీటన్నిటిని బాహ్య ప్రపంచానికి ముఖ్యంగా పార్టీ శ్రేణులకు తెలియనీయకుండా పార్టీయే తన కుటుంబం అన్న ధ్యేయంతో ముందుండి పార్టీ వ్యవహారాలను చక్కపెడుతుం దేవాడు. ఇటీవల తనకు సంక్రమించిన వ్యాధిని కుటుంబ సభ్యులకు తెలిస్తే బాధపడుతారని వారికిగానీ ఇటు సన్నిహితులైన నగరం రమేష్, ప్రస్తుత పార్టీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ ముఖ్యంగా శాసనసభ్యులు పులివర్తి నానికి సైతం తెలియనీయక పోవడంతో వ్యాధి ముదిరి విధి లేని పరిస్థితులు ఎదురైన సంఘటనను గుర్తించిన పులివర్తి నాని పల్లినేని ని వేలూరు నరియా ఆసుపత్రిలో చేర్పించినా మెరుగైన వైద్యం కోసం చెన్నై గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పించి వైద్య ఖర్చులకోసం పార్టీ నుండి నిధులు రప్పించి అన్నీ తానై స్వయంగా చూసుకుంటూ ఎంత ఖర్చైనా వెనకాడకుండా ఆరోగ్యంతో ఇంటికి చేరుస్తామన్న ధీమాతో ఇదే విషయాన్ని పల్లినేని కుటుంబ సభ్యులకు కూడా భరోసా ఇచ్చిన పులివర్తి నాని ఆశలు అడియాసలే అయ్యాయి. చికిత్స పొందుతూ పల్లినేని సెప్టెంబరు 16న పరమపదించటంతో కుటుంబ సభ్యులతో పాటు పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన దహన సంస్కారాలు రోజున ఓ ప్రముఖ నాయకుడికి హాజరుకాని రీతిలో పెద్ద ఎత్తున నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పార్టీలకతీతంగా హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు. పల్లినేని స్థానాన్ని పూరించటం శాసనసభ్యులు పులివర్తి నాని కి పెద్ద సవాలనే చెప్పవచ్చు. ఎవరినీ నొప్పించని మనస్తత్వం ఆయనది. పేదలకు తాను నమ్ముకున్న వారికి తనకు వీలైనంత ఆర్థిక సహాయం చేసిన ఘనత ఆయనకే దక్కింది. రాష్ట్రస్థాయిలో పదవిని అలంకరించి నియోజకవర్గానికి సేవలు అందిస్తారనుకున్న నాయకుడు కుటుంబ పెద్ద దిక్కు మరణించడంతో ఆ కుటుంబం, ఆయన పిల్లల బాగోగులను పట్టించుకొని పార్టీ ఏమాత్రం సహకరిస్తుందో వేచి చూడాల్సిందే. నేడు ఆయన స్వగ్రామం పనపాకం పంచాయతీ గడ్డంవారి పల్లెలో జరిగే శుభస్వీకరణ కార్యక్రమానికి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున నాయకులు స్థానిక ప్రజలు హాజరయ్యే అవకాశం ఉంది.

ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ క్రీడాకారులకు ఉపాధి కల్పనే లక్ష్యం

ఏసిఏ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: ఉమ్మడి చిత్తూరు జిల్లాలలోని సీనియర్ క్రికెట్ క్రీడాకారులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ఎంట్రీ లెవెల్ అంపైర్స్, స్కోరర్స్ నియామకానికి శ్రీకారం చుట్టామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్) తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఓ ప్రైవేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎంట్రీ లెవెల్ అంపైర్స్, స్కోరర్స్ రెండు రోజుల శిక్షణా శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం క్రికెట్ విజయ మాట్లాడుతూ జిల్లాలో క్రికెట్ అన్ని ఫార్మేట్ లలో విజయం సాధిస్తుండడం శుభపరిణామం అన్నారు. గతం కంటే ఇప్పుడు సదుపాయాలు పెరగడమే కాకుండా,ప్రాబబుల్స్ లో టీములు ఎక్కువగా తీసి ఎక్కువగా మ్యాచ్లు నిర్వహించడం వలన గొప్పగా రాణించగలుగుతున్నారన్నారు. జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ముందు ముందు మరింత ఉన్నత స్థాయి క్రికెట్ ఆడగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత క్రికెటర్లనే కాక సీనియర్ క్రికెటర్లకు కూడా క్రికెట్ లో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గతంలో చెప్పిన విధంగా సీనియర్ క్రికెటర్లకు ఉపాధి కల్పించేందుకు అంపైర్స్, స్కోరర్స్ కు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఈ రెండు రోజుల శిక్షణ అనంతరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఓ పరీక్ష విధానం ద్వారా కొంతమందిని సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. వారికి ఏసీఏ నిర్వహించే అంపైర్స్, స్కోరర్స్ పరీక్షలలో అర్హతను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారిని క్వాలిఫైడ్ ఎంపైర్స్, స్కోరర్లుగా నియమిస్తారని తెలియజేశారు. కావున ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు ఈ రెండు రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని క్రికెట్ విజయ్ కోరారు. అనంతరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారు అంపైర్స్ స్కోరర్స్ శిక్షణపై వారి ఉపన్యాసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి, కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు మురళి యాదవ్, కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, శివప్రసాద్, రమణ, ప్రకాష్, కోచ్‌లు సునీల్, క్వాలిఫైడ్ అంపైర్స్ సుదర్శన్, అన్సర్ ఖాన్, అకుల్ అన్నా, రామకృష్ణ హషన్నావల్లి, కిరణ్, ఉదయ్, అకీబ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాల త్రిపుర సుందరి అలంకారంలో చెంగాలమ్మ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి దేవస్థానం నందు శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా శని వారం శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థానం నందు చండీయాగాన్ని వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉభయ కర్తలుగా స్టేట్ పెరుమాలు వారి ధర్మపత్ని గోవిందమ్మ పాల్గొన్నారు. అలంకార ఉభయ కర్తలుగా శ్రీశ్రీ మేనేజింగ్ డైరెక్టర్ రవి సన్నారెడ్డి వారి ధర్మపత్ని మమత వ్యవహరించారు. సాయంకాలం దేవస్థానమునందు శ్రీ నలినీ ప్రియ నృత్యం ఒంగోలు వారిచే శ్రీ చంగాలమ్మ చరితం నృత్య రూపకం, అలేఖ్య బృందం శ్రీకాళహస్తి వారిచే భరతనాట్యం ప్రదర్శనలు, అందర్నీ అలరించింది. మహిళలు అత్యధిక సంఖ్యలో అమ్మవారికి సారెను కసారెడ్డి పాలెం, దేగల పాలెం ,సోనియా గాంధీ నగర్, బాపూజీ కాలనీ సమర్పించారు. ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో ఈ నవరాత్రులు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన శేఖరు, వేద పండితులు హరి స్వామి, మధు స్వామి, లక్ష్మణ స్వామి, రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు కూడా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు శనివారం బంగారు చీర అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవస్థాన అధ్యక్షులు కాకి శ్రీరామ్మూర్తి, కార్యదర్శి ఐడి మర్రి కిషోర్ వేద పండితులు మధు స్వామి తదితరులు పాల్గొన్నారు.

లలితా త్రిపురసుందరి దేవిగా శ్రీ శక్తి చాముండేశ్వరి

ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఆర్ రాజన్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట క్రాస్ రోడ్ యల్ఎస్ నగర్ కాలనీలోని శ్రీశక్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రుల 6వ రోజు శనివారము ఘనంగా నిర్వహించారు. శ్రీలలితా త్రిపురసుందరి దేవి అలంకారములో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారం, హెూమం జరిపి, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయదారులుగా బిరుదాల జయసుధ-హనుమంతరెడ్డి దంపతులు, టి.చంద్రబాబు దంపతులు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్. రాజన్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి, తిరుచానూరు మాజీ వార్డు మెంబర్ మోహన్ రెడ్డి, శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్య అతిథులను ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతించి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి అమ్మవారి తీర్థప్రసాదములు, చీరలు, పోటోలు అందజేశారు.

బాల త్రిపుర సుందరి అలంకరణలో మూర్తి అమ్మవారు

విశాలాంధ్ర-ఎస్ఆర్ పురం: మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ సూపర్వరాజపురం బీసీ కాలనీలో వెలసిన శ్రీ మూర్తి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం రెండవ రోజు ఉత్సవాలు విశేషంగా జరిగాయి. వేకువజామునే ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని అలరించారు. ఉదయం 9 గంటలకు ఉతిష్ట గణపతి షోడశ పూజ, అనంతరం శ్రీ బాల త్రిపుర సుందరి హెూమం, హెూమ మంగళ హారతిని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కటాక్షం పొందారు. మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహించగా, భక్తులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో హరికథా కాలక్షేపం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి.సాయంత్రం శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణలో శ్రీ మూర్తి అమ్మవారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు ఘనంగా స్వాగతం పలుకుతూ హారతులు ఇస్తూ, జైజయకారాలతో ఆలయ రథయాత్రను మరింత వైభవవంతం చేశారు. ఉభయదారులుగా సుబ్బమందడి, నాలి చిన్న పాపమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఉత్సవాలకు ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొని అమ్మవారి సేవలో తరిచారు. భక్తులు నవరాత్రుల వేళ అమ్మవారి అనుగ్రహంతో క్షేమ సౌఖ్యాలు లభించాలని ప్రార్థించారు.

ఆలయాల పాలకవర్గాల్లో అన్యాయం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరంలోని ప్రధాన ఆలయాల పాలక మండలి నియామకాల్లో బిజెపికి తీవ్ర అన్యాయం జరుగుతున్నదని బిజెపి నాయకులు విమర్శించారు. శనివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిజెపి నాయకులు రామభద్ర తదితరులు మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని ప్రధాన ఆలయాల్లో పాలక మండలీ ఏర్పాటు నియామకంలో తమ పార్టీకి చెందిన నాయకులకు చైర్మన్ పదవులు అడగలేదన్నారు. కనీసం పాలక మండలి సభ్యులుగా పదవులు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. అయితే బిజెపి తరఫున చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయానికి పంపిన ప్రతిపాదన పై అతిగతి లేదన్నారు.ఎమ్మెల్యే కార్యాలయంలో ఏం జరుగుతుందో ఎమ్మెల్యే కే తెలియాలని ఆవేదన చెందారు. ఎమ్మెల్యే సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తమ పార్టీకి జరుగుతున్న అన్యాయం పై దృష్టి సారించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ముగం, తోట పాలెం వెంకటేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ సేవలో నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి గ్రామ శక్తి శక్తి స్వరూపిణి శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయం పూజారులు సాంప్రదాయపద్ధంగా నేదురుమల్లి కి స్వాగతం పలికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉండి సకల శుభాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండల పరిధిలోని . ఎగువ కనకంపాలెం గ్రామంలో వెలిసిన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. ఉదయం ఆలయంలోని అమ్మవారికి విశేష అభిషేకాలు అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా అభిషేకాలు అలంకరణలు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ. మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి కామ కోలును రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక వివాహం.. ఆపై గృహహింస

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కోటిరేపల్లి గ్రామానికి చెందిన శిరీష ఈ నెల 20వ తేదీన బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు తమను తన భర్త శివాజీ శారీరకంగా మానసికంగా హింసిస్తున్నాడని అర్ధరాత్రి నోటిలో గుడ్డలు కుక్కి గొంతు పిసికి చంపడానికి ప్రయత్నించారని బాధితురాలు తెలియజేయడం జరిగినది. అతనికి సహకరిస్తున్న అతని తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకోవాలని, బైరెడ్డిపల్లి మండల పోలీస్ వారికి ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీసు వారికి ఫిర్యాదు చేసి ఇన్ని రోజులు గడుస్తున్న ఇప్పటికి కూడా నిందితుల్ని పోలీసు వారు ప్రశ్నించలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. మండలంలో మైనర్ బాలికలపై అఘాయిత్యాలు ఎక్కువవుతున్న తరుణంలో పోలీసు వారు చూసి చూడనట్టు అలసత్వం వహించినట్లయితే వీరికి న్యాయం జరిగేదెలా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో పేదవారైన తమకు డబ్బు ఆశ చూపించే క్రమంలో బడాబడా వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, కేసులంటే తమకు భయం లేదని కోర్టులలోనే తేల్చుకుంటాము అంటున్నారని, నయానో భయానో తమని లొంగదీసుకుని కేసు మాఫీ చేయించే క్రమంలో వారు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇప్పటికే అనేకమందితో మధ్యస్థలను నడిపిస్తున్నారని, వెంటనే నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయాలని బాధితులు తెలియజేస్తున్నారు. ఇంటర్మీడియట్ చదివే 17 సంవత్సరాలు నిండని అమ్మాయిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఈ విధమైనటువంటి గృహహింసకు గురి చేయడం తప్పు కాదా అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నది. మైనర్ అమ్మాయిని తీసుకెళ్లి వివాహం చేయడం తప్పు, ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి బేరాలు సాగించడం తప్పు, వీటన్నిటికీ మించి ఇన్ని రోజులు అవుతున్న నిన్దితులను అదుపులోకి తీసుకోకపోవడం, కనీసం వారిపై కేసు నమోదు చేయకపోవడం అనుమానాలను రేకిస్తున్నదని బాధితులు తెలియజేస్తున్నారు. తమకు నలుగురు ఆడపిల్లలు ఉన్నారని అందులో పెద్దదైన తమ కూతురికి పెళ్లి చేయడం వలన బరువు తగ్గుతుంది అని ఆలోచించామే తప్ప తమ కూతురు జీవితం ఇలా మసిబారి పోతుందని ఎప్పుడూ అనుకోలేదని బాధితురాలి తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాధితులు ఇచ్చినటువంటి ఫిర్యాదును తీసుకుని దర్యాప్తు చేయాలని, లేని పక్షంలో చిత్తూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారి వద్దకు వెళ్లడానికి బయలుదేరుతామని బాధితులు తెలియజేస్తున్నారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎన్వీ రమణకు ఘన సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ దర్శనానికి శనివారం విచ్చేసిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను ఎంజీఎం సంస్థల చైర్మన్ గుడ్లూరు మల్లికార్జుననాయుడు, డైరెక్టర్ మయూర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మయూర్‌మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో త్వరలో సీబీఎస్ఈ స్కూల్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు మాట్లాడుతూ మరోసారి శ్రీకాళహస్తికి వచ్చినపుడు తప్పకుండా ఎంజీఎం విద్యాసంస్థలను సందర్శిస్తామని తెలిపారు. పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నందుకు వారిని అభినందించారు.

శ్రీవారి ఆలయ సిబ్బందికి వస్త్ర బహూమానం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బంది, కల్యాణకట్ట క్షురకులకు శనివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు వస్త్ర బహుమానం అందజేశారు.తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు చేతులమీదుగా వస్త్రాలను అందించారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్లు చెప్పారు. స్వామివారి కృపతో సిబ్బందికి వస్త్ర బహుమానం అందించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, పోటు పేష్కార్ మునిరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రానికి అవసరం

చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర-చిత్తూరు: పర్యాటక రంగ అభివృద్ధి రాష్ట్రానికి ఎంతో అవసరమని చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు తెలిపారు. శని వారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా చిత్తూరు గాంధీ విగ్రహం నుండి మెసానికల్ గ్రౌండ్ వరకు 2కె మారథాన్ రన్ ను చిత్తూరు ఎంపీ జెండా ఊపి ప్రారంభిం చారు. అనంతరం మెసానికల్ గ్రౌండ్స్ లో విద్యార్థులతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుల్లో, పెద్ద వారు వృత్తి, వ్యాపారం పరంగా తీరిక లేని జీవనం గడుపుతూ అలసిపోయి, విసుగెత్తిపోతుంటారని, వీరికి విజ్ఞాన, వినోద యాత్రలు నూతన ఉత్సాహం అందిస్తుందని తెలిపారు. టూరిజం అభివృద్ధి జరిగితే స్థానికంగా ఉపాధి కలుగుతుందని, ప్రజలకు, రాష్ట్రానికి ఆదాయం చేకూరుతుందన్నారు. ప్రపంచంలో స్విట్జర్లాండ్, న్యూజీలాండ్ లాంటి దేశాలతో పాటు మన దేశంలో కాశ్మీర్, కేరళ, గోవా లాంటి రాష్ట్రాలు కూడా పర్యాటక రంగం ద్వారా అధిక శాతం ఆదాయం పొందుతున్నదన్నారు. యాత్రలు చేయడం ద్వారా విద్యార్థులకు తరగతి గదులలో చదువుకున్న పాఠాలతో పాటు మరింత జ్ఞానం పొందవచ్చన్నారు. పర్యాటక శాఖ ద్వారా మన చారిత్రాత్మక కట్టడాలు, ఆలయాలు, తదితరాల గుర్తింపు, పరిరక్షణ, అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక కళల అభివృద్ధి పరిరక్షణలో భాగంగా సెప్టెంబర్ 27న పర్యాటక దినోత్సవంతో పాటు సాంస్కృతిక దినోత్సవంగా గుర్తించిందన్నారు. పండుగలు, ప్రవర్తన సంస్కృతిలో భాగమని, మన ప్రవర్తనను బట్టి సంస్కృతిని అంచనా వేస్తారన్నారు. భారతదేశ సాంస్కృతిక కళలైన భరత నాట్యం, కూచిపూడి, కథకళి లాంటి కళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్తాయి..కళాఖండాలకు, చారిత్రాత్మక నిర్మాణాలకు, ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు భారతదేశం అని పేర్కొ న్నారు.జిల్లా టూరిజం అధికారి నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో పర్యాటక ప్రదేశాల గుర్తింపు, పరిరక్షణ, చారిత్రక కట్టడాల పరిరక్షణ కొరకు ప్రపంచ పర్యాటక సంస్థ సెప్టెంబర్ 27 ను ప్రపంచ పర్యాటక దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి అందరు కృషి చేయాలి అన్నారు. అనంతరం 2కె రన్, ఎస్‌ఏ రైటింగ్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి బాలాజీ, సమగ్ర శిక్షా ఏపిసి వెంకటరమణా రెడ్డి, ఎస్సీ ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు, చిత్తూరు పట్టణ సి ఐ మహేశ్వర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సదస్సు విజయవంతంపై

కలెక్టర్, జిల్లా యంత్రాంగానికి శాసనసభ కితాబు



విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతిలో ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సాధికారత సదస్సును విజయవం తంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా అధికార యంత్రా ంగానికి శాసనసభ కితాబిచ్చింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు జిల్లా కలెక్టర్ ని జిల్లా అధికార యంత్రాంగాన్ని అభినందించారు. ఈ సదస్సుకు పలు రాష్ట్రాల నుంచి ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు, శాంతిభద్రతలను సమగ్రంగా నిర్వహించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకువచ్చినందుకు స్పీకర్ ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎస్పి హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులను కూడా ఆయన అభినందించారు.

రాహు-కేతు పూజల్లో మాజీ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్వదోష నివారణ పూజల్లో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోర్టు న్యాయమూర్తులు శ్రీనివాసనాయక్, బేబీరాణి, కోర్టు పర్యవేక్షకులు రవి, ప్రోటోకాల్ ఏఈవో మోహన్, ఆలయ ఏఈవో విద్యాసాగర్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో మధ్యప్రదేశ్ ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్వదోష నివారణ పూజల్లో శనివారం మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి రాజేంద్ర శుక్ల కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ వేదపండితులు ఈయనకు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈవో మోహన్, ఆలయ ఏఈవో విద్యాసాగర్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్వో రవి, శేఖర్ పాల్గొన్నారు.

గరుడ సేవ కోసం తిరుమల చేరిన గొడుగులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ సేవ కోసం చెన్నైకు చెందిన హిందూ ధర్మార్థ సమితి తరపున 9 గొడుగులు శనివారం తిరుమలకు చేరాయి.ఈ గొడుగులను సదరు సమితి ట్రస్టీ ఆర్.ఆర్. గోపాల్ జీ టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ లకు అందజేశారు. వరుసగా 21వ సారి శ్రీవారికి గొడుగులను సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతా రామ్, ప్రశాంతి, కృష్ణ మూర్తి వైద్యనాథన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి శ్రీవిల్లిపుత్తూరుమాలలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవిమాలలు శనివారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనే యస్వామి ఆలయం వద్ద గల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మాడ వీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు.రెండు కుటుంబాల వారీగా ఆండాళ్ మరియు శిఖామణి మాలలు :ఆండాళ్ మాల మాల అని కూడా పిలువబడే రెండు శిఖామణి దండలు పెద్ద బుట్టలలో ఉంచి, తిరుపతికి 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరుకు చెందిన రెండు కుటుంబాల పూల తయారీదారులు సమర్పిస్తున్నారు. భూదేవి అవతారం గోదాదేవి శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరిం చిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగ మన్నార్‌స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీ గోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు.ఈ కార్యక్ర మంలో తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ మారియప్పన్, ఈవో చక్రవై అమ్మాళ్ శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లిపు త్తూరు ఆలయ స్థానాచార్యులు రమేష్ రంగరాజన్, తదితరులు పాల్గొన్నారు.